



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ ఆదివారం 25 -05-2025 సంపుటి : 01 సంచిక :166 ఎడిటర్ ; పెనుగొండ సతీష్ పేజీలు ; 08 వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

## అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం



**న్యూఢిల్లీ, మే24 (ఆకాంక్ష ):** వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ

మిగతాది 2 లో...

# కేరళను తాకిన రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం, మే24 (ఆకాంక్ష ):** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో

మిగతాది 2 లో...

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

**హైదరాబాద్, మే24 (ఆకాంక్ష ):**



**పార్టీ** అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని

మిగతాది 2 లో...

# ఎవరా దయ్యాలు..ఏమిటా రహస్యం

- బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న చర్చ
- పార్టీలో సంచలనంగా మారిన కవిత వ్యాఖ్యలు




**హైదరాబాద్, మే24 (ఆకాంక్ష ):** కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు ఉన్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. కవిత తాను లేఖ రాసానని ఒప్పుకున్నారు. ఈ లేఖ బిఆర్ఎస్ అంతర్గత రాజకీయాలకే సంబంధించింది తప్ప మరోటి కాదు. తెలంగాణ రాజకీయాలతో దీనికి ఎలాంటి సంబంధంలేదు. బిఆర్ఎస్‌లో జరుగుతున్న నిరంకుశ విధానాలను ఎండగట్టే లక్ష్యంతో కవిత ఈ లేఖ రాసారని అర్థం

మిగతాది 2 లో...

# మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

## పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు



**న్యూఢిల్లీ, మే24 (ఆకాంక్ష ):** కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. దిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ

మిగతాది 2 లో...

# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

## రోడ్ల నిర్మాణాల్లో అటవీ అధికారులు ముందుకు రావాలి

### అటవీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్, మే24 (ఆకాంక్ష ):** గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని, గూడాలకు రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రహదారి సదుపాయం లేకపోతే తమ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మా ప్రాంతం అభివృద్ధి కావద్దా అని నిలదీశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని

మిగతాది 2 లో...

# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి



- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

మిగతాది 2 లో...

**న్యూఢిల్లీ, మే24 (ఆకాంక్ష ):** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి.

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు



- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట,మే24(ఆకాంక్ష ):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం

# గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

## బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజెపి ద్రోహం

- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్, మే24 (ఆకాంక్ష ):**

మిగతాది 2 లో...



## గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్దంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు  ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి,  నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు- చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమీషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే  గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

తెలిపారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్డు కూడా రావడం లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని మంత్రి సీతక్క కోరారు.అటవి చట్టాలను ఉల్లంఘించాలని తాము చెప్పడం లేదని మంత్రి సీతక్క అన్నారు. సరైన రహదారులు సదుపాయాలు రాక తాము చీకట్లోనే మగ్గిపోవాలా అని ఆందోళన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయని అన్నారు. ఆదివాసీలు ఆదిమానవులలాగానే మిగిలిపోతారని చెప్పుకొచ్చారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్‌లను అందుబాటు-లోకి తెచ్చామని గుర్తుచేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయని వాపోయారు. వన్యప్రాణులకు ప్రమాదమని రహదారులు వేయనీయకపోతే ఎలా అని ప్రశ్నించారు. వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడవచ్చని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా అయితే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయని.. వాటిని వర్తింపజేసి ములుగు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వంటి తదితర ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించాలని సూచించారు. మేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి సీతక్క కోరారు.

## కేరళను తాకిన రుతుపవానాలు

కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. దిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల  వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు- ఇమ్యూనిటీ- తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. కొవిడ్ కొత్త వేరియంట్లు భారత్‌లో గుర్తించినట్లు- ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా.. ఎల్ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

# ఎవరా దయ్యాలు..ఏమిటా రహస్యం

అవుతోంది. ఇక దయ్యాలు అంటే ఎవరన్న చర్చ అప్పుడే మొదలయ్యింది. కుట్రలు చేస్తున్న ఆ దయ్యాలే.. తన తండ్రికి తాను రాసిన లేఖను లీక్ చేశాయని.. పార్టీలో తనపై అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయని కవితఆరోపించారు. నిజంగానే కవిత అంటే పడని వారు ఎవరు. పార్టీని గుప్పిట పెట్టుకుని నడిపిస్తున్నది ఆమె సొంత అన్ననే. ఆమనే పెత్తనం చలాయిస్తున్నారు. తరవాత హరీష్ రావు ఉన్నారు. ఆ తరవాత ఒకరిద్దరు ఉన్నా..వారు పార్టీని ప్రభావితం చేసే స్థాయిలో లేరు. దయ్యాలంటే ఈ ఇద్దరేనా అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు కూడా ఇదే కరెక్ట్ అని వ్యాఖ్యానిస్తున్నారు. అన్న కెటిఆర్‌తో కవికు పొసగడం లేదని అంటున్నారు. అమెరికా నుంచి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత. ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. తాను తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరై తిరిగి వచ్చేసరికి.. లేఖ లీక్ అయ్యిందంటూ హంగామా జరుగుతోందని, ఆ లేఖ రెండు వారాల క్రితం కేసీఆర్‌కు తాను రాసిందేనని స్పష్టత ఇచ్చారు. గతంలో కూడా కేసీఆర్‌కు తన అభిప్రాయాలను ఇలా లేఖ ద్వారా చెప్పానని కూడా ఆమె పేర్కొన్నారు. ఆనటి లేఖ ఇప్పటి వరకు బహిర్గతంకాలేదు. ఇప్పుడే ఎందుకు బహిర్గతం అయ్యిందన్న వాదనా ఉంది. లేదా డవర్షన్ పాలిట్రిక్స్‌లో భాగామా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇకపోతే వరంగల్ సభ తరువాత లేఖ ద్వారా తన అభిప్రాయాలను పార్టీ అధినేతకు వెల్లడించానని.. కేసీఆర్‌కు లేఖ రాయడంలో తనకు ఎలాంటి వ్యక్తిగతఎజెండా లేదని ఆమెస్పష్టం చేశారు. తండ్రితో చనువు ఉన్న కవిత వివరాలు నేరుగా చెప్పకుండా లేఖ రాయాల్సిన అసవర ఏముందన్నదే అసలు ప్రశ్న. ఇందులో ఏదో తిరకాసు లేకుంటే లేఖ రాయాల్సిన అవసరమేముంటుంది. పార్టీలో అన్ని స్థాయుల్లో ఉన్న వారూ అనుకునే విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలను మాత్రమే తాను లేఖలో రాశానని చెప్పారు. నేను కేసీఆర్‌కు లేఖలు రాయడం కొత్తేమీ కాదు. ఆయనకు తరచుగా సమాచారం (ఇస్తాను. నేను లేఖ ద్వారా వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో ప్రత్యేకత ఏమీ లేదని ఆమె తేల్చిచెప్పారు. కానీ, ఈసారి తాను రాసిన లేఖ బయటికి రావడం బాధాకరమన్నారు. తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషంగానీ ప్రేమగానీ లేవని ఆమె పేర్కొన్నారు. అయితే, తన తండ్రికి తాను అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే.. దాని వెనుక ఎవరున్నారనే విషయాన్ని పార్టీనాయకులు, తెలంగాణ ప్రజలు అందరూ ఆలోచించాలని.. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయ పడ్డారు. నిజానికి ఇది అంతర్గ విషయమైనప్పుడు చర్చ ఎందుకో అర్థ కాదు. కేసీఆర్ కుమార్తైనైన నేను రాసిన లేఖే బయటికి వచ్చిందంటే.. ఇక సామాన్యుల సంగతేంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ వ్యవహారాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనపై అంతర్గత కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయన్న విషయాన్ని తాను ఇటీవలే బహిరంగంగానే చెప్పానని గుర్తుచేశారు. మొత్తంగా ఇప్పుడు దయ్యాలెవరో కవితకే తెలుసు. పార్టీకి సంబంధించిన ముఖ్యంగా కుటుంబానికి సంబంధించిన విషయాలను రచ్చ చేసి ఏ రకమైన రాజకీయ లబ్ది ఆశిస్తున్నారన్నది తెలియాలి.

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి  రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు.  మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం.  60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే  యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో  తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్  - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా..  ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో  మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా  ఇ÷ఖఒరఉ కక్షూ యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు  సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫోటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## ప్రజల్లో రక్తపోటు నియంత్రణ మీద అవగాహన మరింత రావాల్సిన అవసరం ఉంది

వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యస్ శర్మిష్ఠ.



**మచిలీపట్నం, ఆకాంక్ష:** ప్రపంచ అధిక రక్తపోటు నియంత్రణ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రైవేటు గైనకాలజిస్ట్ వైద్యుల అవగాహన సదస్సు లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యస్ శర్మిష్ఠ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ప్రజల్లో రక్తపోటు నియంత్రణ మీద అవగాహన మరింత రావాల్సిన అవసరం ఉందని,ఆహారంలో అధిక ఉప్పు, నూనెలు, చెక్కెర నియంత్రణ వల్ల అధిక రక్తపోటు మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని, రక్తపోటు నియంత్రణ కొరకు తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన అధిక రక్తపోటును గుర్తించి తగిన చికిత్స అందించి అనారోగ్య సమస్యలను ప్రారంభంలోనే నియంత్రించి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలియజేశారు. ఈ సదస్సులో జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారులు డా.హిమబిందు, జిల్లా స్థాయిలో ప్రైవేటు గైనకాలజిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా ఎస్వీ రంగారావు శ్రీకృష్ణదేవరాయలు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కైకాల సత్యనారాయణ విగ్రహాల ఆవిష్కరణకు సర్వం సిద్ధం.



**గుడ్లవల్లేరు, ఆకాంక్ష :** మండల పరిధిలోని కౌతవరం, చిత్రం,గుడ్లవల్లేరు గ్రామాలలో వంగవీటి మోహన రంగా విగ్రహా ఆవిష్కరణలు వేడుకగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక వైఎస్ఆర్ బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన విశ్వ నట చక్రవర్తి ఎస్వి రంగారావు,వంగవీటి మోహన్ రంగా, విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల విగ్రహాల ఆవిష్కరణ , అలాగే కౌతవరం గ్రామాల్లోని వంగవీటి మోహనరంగా,విశ్వనట సార్వభౌమ కైకాల సత్యనారాయణ విగ్రహాలు అలాగే మండల పరిధిలోని చిత్రం గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణలు ఈనెల 25వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నారు. మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఉత్సవానికి మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధా, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలచౌరి,గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్నారు. విగ్రహాల ఆవిష్కరణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే విగ్రహాల ఏర్పాటు టైల్స్ పనులు పూర్తయ్యాయి .అలాగే వివిధ రంగులతో శోభాయమానంగా అలంకరిస్తున్నారు. ఏర్పాట్ల పనులు పూర్తి చేసుకొని ఆవిష్కరణకు సర్వం సిద్ధం చేస్తున్నారు

## మంత్రి టీజీ భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ, ఆకాంక్ష:** క్రికెట్ గ్రౌండ్ పరిశీలన నిమిత్తం కర్నూల్ వెళ్లిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కర్నూల్ ఎంపి బస్తాపాటి నాగరాజు తో కలిసి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.తన నివాసానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు మంత్రి భరత్, రాజ్యసభ మాజీ ఎంపి టీజీ వెంకటేష్ సాదర స్వాగతం పలికారు.ఎంపి కేశినేని శివనాథ్ కు టీజీ వెంకటేష్ పుష్పగుచ్ఛం అందించగా, మంత్రి టీజీ భరత్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. అలాగే కర్నూల్ ఎంపి బస్తిపాటి నాగరాజు ను కూడా టీజీ భరత్ శాలువాతో సత్కరించారు.

## హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది



**పెడన, ఆకాంక్ష :** హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం పెడన పట్టణంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీ బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు సారథ్యంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ని తోటముల ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి స్మశాన వాటిక అభివృద్ధి కి ఎంపీ వల్లభనేని బాలశౌరి తో కలిసి అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పెడన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కి కావలిసిన నిధుల కోసం జిల్లా ఇంచార్జి మంత్రి,ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే కొంతమేర నిధులు మంజూరు అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏదేమైనా హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం అందరి ప్రజా ప్రతినిధులు,అధికారులతో సమన్వయం తో పని చేస్తానని అభివృద్ధి కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొడ్డు దీక్ష నందుడు,ఉపాధ్యక్షులు బళ్ల ప్రసాద్,కార్యదర్శి వాసా సాంబశివరావు,కోశాధికారి వుటుకూరి ప్రకాశరావు, కమ్మగంటి వెంకటేశ్వరావు,యక్కల శ్యామలయ్య,పృథ్వీ వినోద్,తమ్మా భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు యోగాను జీవనమార్గంగా ఎంచుకోవాలి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజలకు యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి ▪ జర్నలిస్టుల థీమ్ యోగాకు విశేష స్పందన...





**విజయవాడ, ఆకాంక్ష :** వినూత్న కథనాలు, సంచలన వార్తలతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు పాత్రికేయులకు నిత్యనూతన ఆలోచనా శక్తిని అందించే యోగాను జీవనమార్గంగా పాత్రికేయులు ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద కలెక్టర్ లక్ష్మీశ థీమ్ ఆధారిత యోగాభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాసోత్సవాల నాలుగోరోజు, థీమ్ యోగా మొదటి రోజున కలెక్టర్ లక్ష్మీశ జర్నలిస్టులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు తమ రోజువారీ వృత్తిగత జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, డెడ్‌లైన్ల ఒత్తిడి వాతావరణంలో పనిచేయాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని అందించే పాత్రికేయులు తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని. ఇదేవిధంగా జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు వీలుగా ఈ నెల 24, 25వ తేదీల్లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలను ప్రజలకు గొంతుగా.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో ప్రారంభించామని.. మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్-హోంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల ప్రజాభాగస్వామ్యంతో జూన్ 20 వరకు నిర్వహిస్తామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని వివరించారు.

**మన ఘన వారసత్వ సంపద యోగా....**

యోగా భారతీయ ఘన వారసత్వ సంపద అని.. నేడు యోగాను 70కు పైగా దేశాల్లో ఆచరిస్తున్నారని, ఇంతటి విశిష్టత కలిగిన యోగాపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించి, యోగాలో ప్రవేశించి ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేలా మీడియా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ కోరారు. యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వ్యక్తిగత, గ్రూపు కేటగిరీల్లో ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, యోగా పెయింటింగ్, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, వీటిలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, యోగా ట్రైనర్ ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి...పేదలకు పెన్నిధి

- నియోజకవర్గ పరిధిలోని 15బాధిత కుటుంబాలకు.... రూ.8 లక్షల 49వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు...
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో... కోటిన్నర సీఎంఆర్ చెక్కులు పేదలకు అందించాం.



**గుడివాడ, ఆకాంక్ష :** సీఎం రిలీఫ్ ఫండ్ నిధి.. కష్టాల్లో ఉన్న పేదలకు పెన్నిధి వంటిదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నియోజకవర్గ పరిధిలోని 15బాధిత కుటుంబాలకు, 8 లక్షల,49 వేల, 063 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాము శనివారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలో చెక్కులు రావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు.ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది ఎవరిలో నియోజకవర్గ పరిధిలోని బాధ్యత కుటుంబాలకు కోటిన్నర సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.గుండెజబ్బు వస్తే రూ.60వేలు విలువైన ఇంజక్షన్ను గుడివాడ ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. జగన్ ఆర్థిక అరాచకాలు సృష్టించి, అప్పులు చేసి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని విమర్శించారు. కష్టమైనా అభివృద్ధి, సంక్షేమం దిశగా చంద్రబాబు పాలన అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్,టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్, పెద్దు వీరభద్రరావు, కొడాలి రామరాజు, చేకూరు జగన్ మోహన్ రావు,పంద్రాజు సాంబయ్య, వసంతవాడ దుర్గారావు, దాసు శ్యాంప్రసాద్, అల్లాడ శ్రీనివాసరావు, కైలే సుబ్బారావు, పలువురు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తా



- గుల్జార్ చౌక్ మసీద్ సమస్యలపై... మైనార్టీ పెద్దలతో సమావేశమైన ఎమ్మెల్యే
- అసంపూర్తిగా నిలిచిపోయిన.... గుల్జార్ చౌక్ మసీద్ కాంప్లెక్స్ ను పరిశీలిలన
- ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధించుకోవచ్చు: ఎమ్మెల్యే రాము
- కులమత వర్గాలకు అతీతంగా ప్రజలందరూ తనకు సమానమే.... ప్రజల మంచి కోసం కష్టపడతా

**గుడివాడ, ఆకాంక్ష :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ సోదరుల సంక్షేమం, అభ్యున్నతికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

మైనార్టీ పెద్దల ఆహ్వానం మేరకు గుడివాడ పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల గుల్జా చౌక్ మసీదుకు శనివారం ఎమ్మెల్యే రాము వెళ్లారు. మసీదు ప్రాంగణం పరిశీలించిన ఎమ్మెల్యే రాము, సమస్యలపై మైనార్టీ పెద్దలతో మాట్లాడారు.అనంతరం ఏళ్లుగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న మసీద్ కాంప్లెక్స్ లో గల 28 దుకాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాము. దుకాణ అద్దెదారులు మరియు మసీదు పెద్దలతో మాట్లాడారు.దుకాణదారులు, మైనార్టీ పెద్దల సమస్యలు, అభ్యంతరాలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము, మైనార్టీ సోదరుల మనోభావాలను గౌరవిస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాననీ భరోసా ఇచ్చారు. ప్రధానంగా ఆర్థిక లావాదేవీలను పూర్తి అకౌంటు బులిటితో అందరూ కలిసి పారదర్శకంగా నిర్వహించుకోవాలని సూచించారు.8 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న దుకాణ సమస్యకు అందరి ఆమోదంతో ఎమ్మెల్యే రాము పరిష్కార మార్గం చూపడంతో మైనార్టీ పెద్దలు మరియు దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ మైనార్టీ సోదరులందరూ ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. గుడివాడలో మైనార్టీ సోదరుల కలిసికట్టుగా ప్రతిపాదనలు తీసుకొస్తే ,వారి అభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కుల మత వర్గాలకు అతీతంగా గుడివాడ నియోజకవర్గంలోని ప్రజలందరూ తనకు సమానమేనని, ప్రజల మంచి కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు,గుడివాడ మైనార్టీ పెద్దలు షేక్ ఇబ్రహీం, జానీ షరీఫ్,నూర్, జహూర్, రసూల్, సర్తాజ్ పాషా ,సయ్యద్ జబిన్, మన్వర్, సర్కార్, మోబిన్, ఫిరోజ్, రఫీ, కరిముల్లా, రబ్బానీ, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సింగలూరు గ్రామస్తుల దాహం తీర్చేందుకు భగీరథ ప్రయత్నం అభినందనీయము:చంద్రాల గ్రామ సర్పంచ్ అర్జున్ రావు



**గుడ్లవల్లేరు, ఆకాంక్ష :** సింగలూరు గ్రామస్తుల దాహం తీర్చేందుకు పాతాళ గంగాను రప్పించేందుకు డాక్టర్ బండారు శ్యాం భగీరథ ప్రయత్నం అభినందనీయమని చంద్రాల గ్రామ సర్పంచ్ అర్జున్ రావు అన్నారు. మండల పరిధిలోని చంద్రాల శివారు గ్రామం సింగలూరు గ్రామంలో మంచినీటి చెరువు నందు గురువారం ప్రముఖ సంఘ సేవకులు, భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ ఆర్థిక వితరణతో గ్రామస్తుల దాహం తీర్చేందుకు బోరు వేసే పనులను గ్రామ సర్పంచ్ అర్జునరావు బండారు శ్యామ్ కుమార్ సరస్వతి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాలిశెట్టి అర్జున్ రావు మాట్లాడుతూ సింగలూరు గ్రామస్తుల దాహం తీర్చేందుకు బండారు శ్యామ్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని, గ్రామ మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలుగా ఎంతగానో కృషి చేస్తున్నారని, గ్రామ అభివృద్ధి పనులు సాధిస్తున్నారని, గ్రామ అభివృద్ధి కోసం వెన్ను చూపకుండా ముందడుగు వేస్తున్నారని అన్నారు. గ్రామస్తులందరినీ ఒక తాటి మీదకు తీసుకువచ్చి ప్రభుత్వ అధికారులతో సంప్రదించి గ్రామాభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. గ్రామ మౌలిక వసతుల కల్పన గత కొన్ని ఎనలేని కృషి డాక్టర్ బండారు శ్యామ్ చేస్తున్నారని అయన వివరించారు. జిల్లాలోని అనేక గ్రామాలకు సింగలూరు గ్రామం ఆదర్శ గ్రామంగా నిలిచిందని ఆయన వెల్లడించారు. ఊరికి ఉపకారిగా అనేక గ్రామాలకు డాక్టర్ శ్యామ్ కుమార్ ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కోసం డాక్టర్ శ్యాం కుమార్ కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ సూపరింటెండెంట్ గద్దె సోమరాజు, వుద్దంటి శివనాగమల్లేశ్వరరావు, కోటా పైడేశ్వర రావు, మాచర్ల రమణయ్య, బిట్రా అర్జునరావు, దోనేపూడి ప్రసాద్,తుమ్మలచర్ల లక్షణరావు, ఆకురాతి సూర్యప్రకాష్ రావు, ఆకురాతి జనార్దన్ , మాచర్ల రమణయ్య, తుమ్మలచర్ల లక్ష్మణరావు, బిట్రా అర్జునరావు, నందం పూర్ణచంద్రరావు, చిలుకోటి తాతయ్య, చిలుకోటి సత్యనారాయణ, దోనేపూడి ప్రసాద్, ఆకురాతి సూర్యప్రకాశరావు, మాచర్ల శశీంద్రరావు, ఆకురాతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి:అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

## తెలుగు సంస్థ తెలుగు విజ్ఞాన సమితి మందిరాన్ని సందర్శించిన బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, ఆకాంక్ష :** తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం బెంగళూరు నగరంలోని ప్రముఖ తెలుగు సంస్థ తెలుగు విజ్ఞాన సమితి మందిరాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సందర్శించారు. 1976 సంవత్సరం మే నెలలో అప్పటి ఆంధ్రప్రదేశ్ విద్యా సాంస్కృతిక శాఖ మంత్రి మండలి వెంకట కృష్ణారావు బెంగళూరులోని ఈ తెలుగు విజ్ఞాన సమితి ప్రాంగణంలో పాఠశాల భవనాన్ని ప్రాంభించారు. అప్పట్లో తమ తండ్రితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఐదు దశాబ్దాల తర్వాత శనివారం ఈ పాఠశాలను సందర్శించి అలనాటి అపూర్వ క్షణాలను గుర్తు చేసుకున్నారు. బెంగళూరు నగర సందర్శనకు విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్ ఈ మేరకు సమితి ప్రాంగణంలోని శ్రీ కృష్ణదేవరాయ కళా మందిరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవ ఘట్టంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది తన జీవితంలో ఒక మధుర ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. తెలుగు రాష్ట్రేతర ప్రాంతాలలోనూ, విదేశాల్లోనూ తెలుగు భాషా సంస్కృతుల వికాసం చూడముచ్చటగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పరభాషా వ్యామోహం ఒకింత పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగు మీడియంలో చదువుకుని దేశ విదేశాల్లో ఎందరో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. తెలుగులో చదివితే పురోగతి ఉండదనడం సరికాదన్నారు. జాతీయ స్థాయిలో గతంలో రెండో స్థానంలో ఉన్న తెలుగు భాష నాల్గో స్థానానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. తెలుగు భాషను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రెండో అధికార భాషగా గుర్తించిందని తెలుగు ప్రజలు అధికంగా ఉన్న ఇతర తెలుగేతర రాష్ట్రాలకు ఇది స్ఫూర్తిదాయకం కావాలని ఆయన ఆకాంక్షించారు. కన్నడ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా ఇక్కడి తెలుగు వైభవం చూసి తన హృదయం ఉప్పొంగుతోందన్నారు. భాష అంతరిస్తే జాతి నశిస్తుందని హెచ్చరించిన ఆయన తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సభను ఉద్దేశించి డాక్టర్ రాధాకృష్ణరాజు మాట్లాడుతూ తెలుగు విజ్ఞాన సమితితో మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాలు పంచుకునే అపూర్వ అవకాశం తనకు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఇదే వేదికపై డాక్టర్ రాధాకృష్ణరాజుకు ఆయన ప్రత్యేక జ్ఞాపికను అందజేసి అభినందించారు. అనంతరం సమితి పదాదికారులంతా మండలి బుద్ధ ప్రసాదును ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర అధ్యక్షులు గంజి జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి కంటె అశోక్, తెలుగు విజ్ఞాన సమితి ప్రధాన కార్యదర్శి ఇడమకంటి లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్.ఆదికేశవులు నాయుడు, కోశాధికారి సి.ఎ. వరద రాజు, సంయుక్త కార్యదర్శి ఎంఎస్.చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు కృష్ణయ్య నాయుడు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

### గోడ పత్రిక ఆవిష్కరణ...

ఇదే వేదికపై ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర, తెలుగు విజ్ఞాన సమితిల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరుగనున్న సాంస్కృతిక వేడుకల గోడ పత్రికను ఎమ్మెల్యే డా.మండలి బుద్ధ ప్రసాద్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విజయవతం కావాలని ఆకాంక్షించారు.



# యోగాలో శిక్షణ పొంది గ్రామ స్థాయిలో ట్రైనర్లను తయారు చేయాలి

## జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు

**మచిలీపట్నం, ఆకాంక్ష :** యోగాలో శిక్షణ పొంది గ్రామ స్థాయిలో ట్రైనర్లను తయారు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు యోగా మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో న్యూఢిల్లీ ఆయుష్మ శాఖ వారి ఆధ్వర్యంలో వర్చువల్ గా యోగ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో వివిధ శాఖల ఉద్యోగులు యోగ శిక్షణ కలిగి నమోదుకాబడిన 100 మంది యోగా మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ నుండి యోగ ఆంధ్ర కార్యక్రమం మొదలైందన్నారు. ఇందులో భాగంగా తొలి రోజున యోగ ప్రోటోకాల్ అనుసరిస్తూ కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం వచ్చే జూన్ నెల 21వ తేదీ 11వ అంతర్జాతీయ దినోత్సవం వరకు జరుగుతుందన్నారు. యోగ మాస్టర్ ట్రైనర్లు ఇక్కడ బాగా శిక్షణ పూర్తి చేసుకుని మండలాలకు వెళ్లి అక్కడ గ్రామస్థాయిలో యోగా ట్రైనర్ లకు శిక్షణ ఇచ్చి సిద్ధం చేయాలన్నారు. వారు ఆ ట్రైనర్లు గ్రామాల్లో ప్రతి 50 నుంచి నూరు మంది కుటుంబాలకు యోగా లో శిక్షణ ఇస్తారన్నారు. ఆ విధంగా అందరూ శిక్షణ పొంది వచ్చే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున వారి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట మాట్లాడుతూ యోగా వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల వ్యాధులున్నవారు యోగ చేసినట్లయితే ఆరోగ్య సమస్య కొంతవరకు తగ్గుతుందని, ఆహారం అరుగుదల తక్కువగా ఉన్నవారు, కీళ్ల నొప్పులు ఉన్నవారు యోగ చేసినట్లయితే ఆ సమస్యలు తగ్గు ముఖం పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి జావేద్ ఖాన్, వైద్య ఆరోగ్య, ఆయుష్, పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలి:డిసిఎంఎస్ బండి రామకృష్ణ

**మచిలీపట్నం, ఆకాంక్ష :** మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మచిలీపట్నం నియోజకవర్గం టౌన్ మరియు రూరల్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ జూన్ 6 ,7 ,8 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయడంలో కూటమిలో భాగంగా మన వంతు పాత్రను పోషించాలని బండి రామకృష్ణ అన్నారు. మచిలీపట్నం మరోసారి బీచ్ ఫెస్టివల్ ద్వారా చరిత్రకెక్కనున్నదని ఫెస్టివల్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సారధ్యంలో బీచ్ ఫెస్టివల్ కు అధికారులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. బీచ్ ఫెస్టివల్ లో సాంస్కృతి కార్యక్రమాలతో పాటు క్రీడాకారులకు కొరకు ప్రత్యేక ఏర్పాట్లు అలాగే భారతదేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయ శాకాహార మాంసాహార స్టాల్స్ భోజన ప్రియుల కొరకు ఏర్పాటు అతిథుల కొరకు మౌలిక వసతుల కల్పన మచిలీపట్నం సాంప్రదాయ బద్ధమైన రోల్డ్ గోల్డ్,కలంకారి, బందరు మిఠాయిలైనలడ్డు, హల్వా,బాదంపాలు స్టాల్స్ ఏర్పాటు పిల్లల వినోదాల కొరకు వివిధ రకాల ఆటల కొరకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయనున్నారని బండి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, మహమ్మద్ సమీర్, పినిశెట్టి వేణు,కూనపురెడ్డి ప్రసాద్,జన్నునాగరాజు,ఊచా చంటి,తోట రాజేష్,రామినాయుడు,సుదర్శన్,పవన్, పృద్వి, కొండా మేస్త్రి, మంత్రి పృద్వి, ఉడుముల బుజ్జి,వాకాలరావు,మణిబాబు,పామర్తిరాజేష్,యేసు,లంకెశ్రీనివాస్,కోటి, మహమద్ భాషి, నాంచారయ్య, గంపల కృష్ణ,రామారావు,నాగరాజు, వడ్డీ సాయి,ధర్మతేజ,కొక్కు లక్ష్మణ,తిరుమలశెట్టిరాజు,శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.




# 64 వార్డులలో యోగాంధ్ర కార్యక్రమాలు



**విజయవాడ, ఆకాంక్ష** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర పరిధిలోని 64 వార్డులో స్పెషల్ ఆఫీసర్లు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు యోగాంధ్ర లో భాగంగా వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు భాగస్వామ్యంతో తమ తమ వార్డుల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సర్కిల్ వన్ పరిధిలోని కేవిల్ రావు పార్క్, సర్కిల్ 2 పరిధిలోని బిఆర్టిఎస్ రోడ్, సర్కిల్ 3 పరిధిలోని రివర్ ఫ్రంట్ పార్క్ నందు యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వాముతో యోగాంతరను విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు భారీ స్థాయిన పాల్గొని యోగాను నేర్చుకోవటమే కాకుండా వారి ఇంట్లో యోగాను నేర్పుతూ వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్యంగా ఉండేటట్టు ప్రజలు చర్యలు తీసుకుంటున్నారు. కేవలం 64 వాటిలలోనే కాకుండా వెహికల్ డిపోలో కూడా డ్రైవర్లు, సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతీ, యువకులు, ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు బిఆర్టిఎస్ రోడ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# కృత్తివెన్ను మండలంలో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవములు



**కృత్తివెన్ను, ఆకాంక్ష :** కృత్తివెన్ను మండలం కొమల్లపూడి పాటిమీద ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి చైత్రమాసంలో జరిగే శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవములు శ్రీ పోలేరమ్మ భక్త బృందం వారి ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా జరుగుతున్నవి. గ్రామస్తులకు ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన చరిత్ర గల శ్రీ పోలేరమ్మ జాతర ఈనెల 21/05/2025 నుండి 25/05/2025 వరకు జరుగును. శ్రీ పోలేరమ్మ భక్త బృందం కమిటీ వారు స్థల పురాణం గురించి మాట్లాడుతూ పూర్వం ఎక్కడో భూగర్భంలో ఉన్న పోలేరమ్మ కి పసుపు కుంకుమలు నోచుకోక 11 సంవత్సరముల ఒక బాలుడు పై వచ్చి గ్రామం సుభిక్షంగా ఉండాలంటే భక్తులకు తమ కోర్కెలు తీర్చాలంటే నాకు గద్దె నిర్మించి జలాభిషేకం నిర్మించి తొమ్మిది బిందెలతో నీళ్లు జలాభిషేకం చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన ఎడల మీరు కోరిన కోరికలు తీర్చగలదాననని శ్రీ పోలేరమ్మ బాలుడు నోట పలికించనని వారు తెలియజేశారు. అప్పటినుండి పెడన నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాల గ్రామస్తులే కాకుండా ఇతర జిల్లాల నుండి, పొరుగు రాష్ట్రాలనుండి ప్రతి శుక్రవారం కొమల్లపూడి పాటిమీద గల శ్రీ పోలేరమ్మను భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రతి శుక్రవారం భక్తులు పక్కనే ఉన్న కొలను లో తొమ్మిది బిందెల నీళ్లు జలాభిషేకం చేసి తమ కోర్కెలు కోరిన యెడల మరలా వచ్చే శుక్రవారం నాటికి కోర్కెలు నెరవేరునని భక్తుల విశ్వాసం. గణాచారి, వలవల నాగరాజు, స్వామి కమిటీ ప్రెసిడెంట్ పత్తిపాటి బలరాం, వైస్ ప్రెసిడెంట్ ఏనుగు శ్రీనివాసరావు, సాయల బాబులు, సురవరపు నాగరాజు, ఇల్లా రామాంజనేయులు, ముసలయ్య కొప్పినేటి, ఏడుకొండలు బోయిన శ్రీనివాసరావు, పాశం బాలాజీ, అందే వెంకట పుల్లారావు, కమిటీ బృందం భక్త బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్దే ఏసీఏ లక్ష్యం



**విజయవాడ కర్నూల్, ఆకాంక్ష :** రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం క్రీడాంధ్రపదేశ్ కానుంది. రాష్ట్రంలోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావటమే లక్ష్యంగా ఏసీఏ కృషి చేస్తుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. కర్నూల్ పట్టణం మునగాలపాడు ప్రాంతంలోని కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని క్రికెట్ గ్రౌండ్ ను శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూల్ ఎంపి బస్తిపాటి నాగరాజు లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పరిశీలించారు. కలెక్టర్ రంజిత్ బాషా ను గ్రౌండ్ వివరాలు ఎంపి కేశినేని శివనాథ్ తెలుసుకున్నారు. మంత్రి టీజీ భరత్, కర్నూల్ ఎంపి బస్తిపాటి నాగరాజు సహకారంతో త్వరలోనే మునగాల పాడులోని క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రికెట్ గ్రౌండ్ ను అభివృద్ధి చేస్తే కర్నూల్ కు కొత్త కళ సంతరించుకుంటుదన్నారు. మౌలిక సదుపాయాలు లేక యువత క్రీడాల పై దృష్టి పెట్టడం లేదని, యువతను క్రీడల వైపు ప్రోత్సహించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద రెడ్డి, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్ లతో పాటు కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పలు విభాగాల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలి

## జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు




**మచిలీపట్నం, ఆకాంక్ష :** ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ( ఐ ఆర్ సి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిఆర్ఓ ప్రారంభించి రక్తదానం చేశారు. అనంతరం డిఆర్ఓ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యత అని ప్రజలందరూ ఆ దిశగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు. ఐ ఆర్ సి ఎస్ ఒక గొప్ప స్వచ్ఛంద సంస్థని మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు నెలకొల్పబడిందన్నారు. జిల్లా ఐఆర్సిఎస్ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉంటూ రక్త దానాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే మచిలీపట్నంలో మొదటి శిబిరం ఏర్పాటు చేశారన్నారు. రక్తదానం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క రక్తదాన కార్యక్రమమే కాకుండా మిగిలిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా సజావుగా చేయాలన్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ రక్తదానం ఒక మహా దానం అని, వాస్తవంగా ప్రకృతిలో తయారు చేయడానికి వీలు లేనిదన్నారు. రక్తం గాని నీరు గాని తయారు చేయలేమని, రక్తం కొరత ఎక్కువగా ఉన్నందున ఐ ఆర్ సి ఎస్ ద్వారా రక్తదాన శిబిరం చేపట్టారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆ విధంగా చేసిన రోజున వారికి సెలవు కూడా ఉంటుందన్నారు. ఐ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని మండలాల్లోనూ ఐఆర్సిఎస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా మచిలీపట్నంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ స్వయంగా పాల్గొని రక్త దానం చేయడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుకు సహకరించిన డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, స్థానిక ప్రముఖులు కుంచే నాని, డాక్టర్లు హనుమంతరావు, శివ ప్రసాద్, ఐ ఆర్ సి ఎస్ సమన్వయకర్త హరికృష్ణ, యాజమాన్య సభ్యులు రామ్ బాలాజీ, రమేష్, మాధవి, కృష్ణ తేజ, డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయండి:సి పి ఐ మండలకన్వీనర్ రెడ్డెప్ప



**తనకల్లు, ఆకాంక్ష :** ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ శోభా సువర్ణమ్మకు వినతి పత్రం అందించారు. గత ఐదు సంవత్సరాల క్రితం తనకల్లు మండలానికి చెందిన నిరుపేదలు పనుల నిమిత్తం మొలకలచెరువులోని టమోటా మండిల్లో పనులు చేసుకుంటూ బాడుగ ఇండ్లలో ఉంటూ చాలా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితుల్లో సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం బి.కే.యం. యు. మరియు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బొంతలపల్లి గ్రామ పొలంలో సర్వే నంబర్ 1083 ఏ లో నాలుగు ఎకరాల 20 సెంట్లు ప్రభుత్వ గయాలు భూమిలో జెండాలు పాతి ఇల్లు లేని నిరుపేదలందరూ గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువ కావడంతో ఇల్లు లేని నిరుపేదల పక్షాన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో %ష. ్రా. చీశీ%.1225/2024 కేసు వేయడం జరిగింది. పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్ తో పాటు కదిరి ఆర్డిఓ జిల్లా కలెక్టర్ కిఅనేకసార్లు వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు ఇంటి పట్టాలు మంజూరు చేయలేదని పేద ప్రజలపై దయవుంచి పట్టాలు మంజూరు చేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కదిరప్ప కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి పవన్, సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప మొలకలచెరువు సిపిఐ కన్వీనర్ అంజనప్ప తనకల్లు మండల సహాయ కార్యదర్శి ఆనంద్ రవి రవీంద్ర నాయక్ సుగుణమ్మ సాలెమ్మ శ్రీనివాసులు వెంకటేష్ మురళి అరుణతోపాటు ఇల్లు లేని నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా పంపిణీ చేసి ఆదర్శంగా నిలుస్తాం:రేషన్ డీలర్లు




**పోరుమామిళ్ల /కాశినాయన, మే 24(ఆకాంక్ష పత్రిక) :** ఎండియు వ్యవస్థను రద్దు చేసి తిరిగి డీలర్ వ్యవస్థను పునరుద్ధరింప చేసినందుకు శనివారం కాశినాయన మండల కార్యాలయం ఆవరణలో రేషన్ డీలర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ మంత్రినాదెండ్ల మనోహర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బ్రిటీష్ కాలం నుండి ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సేవలు అందించి అందరికి చేదోడు వాదోడుగా ఉన్న డీలర్ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యంచేసి డీలర్లు వీధిన పడేలా చేశారన్నారు. డీలర్ వ్యవస్థను తిరిగి ఇప్పుడు పురుద్ధరింపచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎంత సమయం తీసుకు న్నా ఓపికతో నిజాయితీగా పనిచేసి ప్రజల్లో ఆదర్శంగా నిలుస్తామన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లిలో బి యునైటెడ్ ఫార్మసీ



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/అల్వాల్/ఆకాంక్ష మే 24 :** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో హస్మత్ పేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బి యునైటెడ్ ఫార్మసీ(మెడికల్ షాప్) ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలసి రిబ్బన్ కట్ చేసి బి యునైటెడ్ ఫార్మసీ మెడికల్ షాప్ ను ప్రారంభించి నిర్వాహకులుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ షేక్ హర్షద్, మొహమ్మద్ ఖదీర్ మాట్లాడుతూ నాణ్యమైన మందులను మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించటమే మా లక్ష్యం అని అన్నారు. హస్మత్ పేట్ ప్రాంతంలో అన్ని రకాల మందులు కూడిన ఫార్మసీని ప్రారంభించామని, హొల్ సేల్ రేట్లు తో పాటు హొమ్ డెలివరీ సదుపాయం అందుబాటులో ఉందని, ప్రజలకు 20 నుంచి 30 వరకు శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నామని అన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా సంతోషంతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మక్కల నర్సింగ్ రావు, నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, సయ్యద్ ఇజాజ్, ఖాదీర్, మేకల హరినాథ్, రాజు గౌడ్, మట్టి శ్రీనివాస్. బుర్రి యాదగిరి, నాగేష్ ముదిరాజు, రాజుగౌడ్. మట్టి శ్రీనివాస్, మక్కల సత్యనారాయణ, బాలరాజు, మీరాజ్, కుమ్మరి బాలరాజు, రాజు గౌడ్, పిట్ల రాజు ముదిరాజు, కుమ్మరి రాజు, షేక్ బుర్హాన్, మొహమ్మద్ ఖలీల్, జహంగీర్, సర్వర్, అఫ్జల్, అస్గర్, అక్బర్, అఫ్సర్, చందు యాదవ్, వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మన్ కీ బాత్ దిగ్విజయవంతం విజయవంతం చేద్దాం:మండల అధ్యక్షులు సాయం శ్రీధర్

**రైల్వే కోడూరు ఆకాంక్ష మే 24 :** ప్రతినెలా చివరి ఆదివారం, గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనసులో మాట ( మన్ కీ బాత్ ) కార్యక్రమం నేడు (25/05/2025 ) ఉదయం 11.30 నిముషములకు డి.డి ఛానల్ నందు కానున్నదని. దేశ రక్షణకు సంబంధించిన అనేకానేక విషయాలు మోదీ ప్రస్తావించడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు తప్పక వీక్షించి కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని రైల్వే కోడూరు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ మండల నాయకులను, కార్య కర్తలకు తెలియజేయడం జరిగినది.

# తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్ల పర్యవేక్షణ సమీక్ష..



**కడప జిల్లా ఆకాంక్ష మే 24:** త్వరలో జరగబోతున్న తెలుగుదేశం మహానాడు సందర్భంగా మహానాడు ఏర్పాట్ల సంబంధించిన పర్యవేక్షణ, సమీక్ష కడప ఆర్ అండ్ బి విశ్రాంత గృహంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఇన్చార్జి మంత్రి సంధ్యారాణి, శాసనసభ సభ్యులు, మండల సభ్యుల పాల్గొనడం జరిగినది. మహానాడు సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై సమీక్ష లో విస్తృతంగా చర్చ నిర్వహించారు. ముఖ్యంగా వసతి, రవాణా, భోజనం, సదస్సు ఏర్పాట్లు, భద్రతా చర్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగినది. సమీక్షలో పాల్గొన్న రైల్వే కోడూరు టీటీపి బాధ్యులు ముక్కా రూపానంద రెడ్డి, మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు చేయవలసిన చర్యలను వివరించారు. ప్రతి అంశాన్ని సమర్థంగా అమలు చేయాలని, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అనంతరం కడప జిల్లా చింతకొమ్మ దిన్నె మండలంలోని పబ్బాపురం పరిధిలో మహానాడు ఏర్పాటు పనులు, మంత్రులు ఇన్చార్జులు శాసనసభ్యులు మండల సభ్యులతో కలిసి ముక్కా రూపానంద రెడ్డి పర్యవేక్షించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సమాఖ్య అధ్యక్షులు పంతం గాని నరసింహ ప్రసాద్ ఎన్డీఏ కూటమి నాయకులు అధికారులు పాల్గొని తమ సూచనలు ఆలోచనలు వెల్లడించి మహానాడు విజయవంతానికి అందరూ కలిసికట్టుగా కలిసి పనిచేసి దిగ్విజయవంతం చేయాలని నిర్ణయించడం జరిగినది

# చెప్పులు కుట్టుకునే మాదిగలపై జులుం పనికిరాదు.



**బద్వేలు,ఆకాంక్ష మే 24:** బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డులో, సిద్ధవటంరోడ్డు లలో ఉన్న ఫుట్పాత్ పైన చెప్పులు కుట్టుకొని జీవనం సాగించే వారిపైన బద్వేల్ పురపాలక శాఖ అధికారులు జులుం చూపించి వారు వేసుకున్న పట్టలు తొలగించడం అన్యాయమని, శనివారం దళిత సీనియర్ నాయకులు బత్తలకూర కేశవయ్య, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు ఓఎస్పి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు మెలుకు పుల్లయ్య లు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఫుట్ పాత్ పైన చెప్పులు కుట్టుకునే వాళ్ళ జీవన విధానంపై కమిషనర్, ఆర్డిఓ ఒకరిపై ఒకరు చెప్పుకోవడము విడ్డూరంగా ఉందని వాళ్ళు ఏమైనా షెడ్డు వేసుకొని చెప్పులు కొట్టడం లేదని, ఫుట్పాత్ పైన చెప్పులు కుట్టుకొని బతుకు జీవనం సాగిస్తున్న వారిపైన, ఇబ్బందిగా ఉందని, వేసుకున్న పట్టాలు తొలగించడం దుర్మార్గమైన చర్యలు అని వారు ఖండించారు. ఇప్పటికైనా అధికారులు ఆర్డీవో చెప్పులు కుట్టుకునే వారికి సరైన బంకులు ఏర్పాటు చేయాలని వాళ్లకు సహాయ సహకార అందించాలని వాళు డిమాండ్ చేశారు.

# చిన్నారిని హతమార్చిన మానవ మృగాన్ని ఉరి తీయాలి-ఆవాజ్



**బద్వేలు,ఆకాంక్ష ,మే 24:** పట్టణం లోని ఆవాజ్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ కడప జిల్లా అధ్యక్షులు పి చాంద్ భాషా , బద్వేల్ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్ ,అబ్దుల్ సత్తార్ లు మాట్లాడుతూ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగేళ్ల అభం శుభం తెలియని చిన్నారిని అరటిపండు ఇస్తానని ఆశ చూపించిన మానవ మృగం రహమతుల్లా అలియాస్ కబీర్ చిన్నారి పై లైంగిక దాడి చేసి చిన్నారి నీ బండరాయితో కొట్టి హతమార్చాడు. చిన్నారి మృతదేహాన్ని ముళ్లపదల్లో పారేసి ఏమి తెలియనట్టు అమాయకంగా నటిస్తూ ఉన్నాడు. చిన్నారి తల్లిదండ్రులు పొద్దుటూరు పట్టణంలో నివాసం ఉంటున్నారు బంధువుల పెళ్లికి కంబాలదిన్నె వచ్చి తల్లిదండ్రులు పెళ్లిలో ఉండగా నిందితుడు చిన్నారిని తీసుకుని వెళ్లి ఇంత ఘోరం చేశాడు. చిన్నారి కనపడకుండా పోయేసరికి ఆ ప్రాంతమంతా వెతకగా నిందితుడు రహమతుల్లా ఏమి తెలియనట్టు అమాయకంగా కూర్చుని ఉన్నాడు. అతనిపైన అనుమానం వచ్చి అడగగా నాకేమీ తెలియదు అని నటించాడు. అతని చొక్కాకు రక్తం మరకలు ఉండగా తల్లిదండ్రులు గట్టిగా నిలయడంతో అతను పారిపోయేదానికి ప్రయత్నం చేశాడు. అతన్ని పట్టుకొని విచారించగా జరిగిన ఘోరాన్ని అతడు ఒప్పుకున్నాడు. అక్కడ ఉన్న ప్రజలు నిందితుడిని దేహ శుద్ధి చేయగా పోలీసులు వచ్చి అతని తీసుకెళ్లారు. ఇంత ఘోరానికి పాల్పడిన మానవ మృగాన్ని ఉరిశిక్ష వేయాలని వారు అన్నారు. చిన్నారి తల్లిదండ్రులకు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర హొమ్ మినిస్టర్ ,మరియు రాష్ట్ర ప్రభుత్వం చిన్నారి తల్లిదండ్రులకు అండగా ఉండి మానవ మృగాన్ని ఉరిశిక్ష పడేలా కఠినంగా వ్యవహరించి చిన్నారి కుటుంబాన్ని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆవాజ్ నాయకులు కే బి రసూల్ ,ఎస్ ఖాజ గౌస్ ,ఎస్ మస్తాన్ ,ఎస్ అన్వర్ ,ఎస్ నాగూర్ పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉగ్రవాదాన్ని ప్రతిఘటిద్దాం.

## ఉగ్రవాద వ్యతిరేక పోరాటమా? అమెరికాకు లొంగుబాట?

### మతసామరస్యం- దేశ సమగ్రత పరిరక్షణకై సమైక్యత యాత్రలను జయప్రదం చేయండి.

**బద్వేలు,ఆకాంక్ష , మే 24 :** బహల్గాం ఉగ్రదాడి ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం రాష్ట్రవ్యాప్తంగా మతసామరస్యం- దేశ సమగ్రత పరిరక్షణక సమైక్యతా యాత్రలు చేపట్టాలని ముద్రించిన కరపత్రాలను సిపిఎం అట్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అట్లూరు మండల కార్యదర్శి ఇ .రమణయ్య సంయుక్తంగా మాట్లాడుతూ పహల్గాం పర్యాటక ప్రాంతంలో ఏప్రిల్ 22వ తేదీన పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో 26 మంది పర్యాటకులు బలైపోయారని, పర్యాటకులను వారి మతాన్ని అడిగి తెలుసుకుని హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజనను తీసుకురావాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టాలని, పథకం పన్నారని, మన దేశ విదేశాంగ కార్యదర్శి మతపరమైన యువజన తీసుకురావడానికి ఈ ఉగ్రదాడి జరిగిందని స్పష్టంగా ప్రకటించారని గుర్తు చేశారు. అయితే దేశ ప్రజలు సమైక్యంగా ఐక్యంగా నిలబడి ఈ పథకాన్ని వమ్ము చేయడాన్ని మతోన్మాద శక్తుల కు ఇది నచ్చలేదని, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం అమలు చేసిందని, కానీ కొన్ని శక్తులు ఉగ్రవాదానికి మతంతో ముడేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని, ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని వదిలేసి వక్రబుద్ధితో మతోన్మాదాన్ని, ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి దేశాన్ని బలహీన పరుస్తున్నారని, ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎదుర్కొనాలని, మతోన్మాదానికి,యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా మతసామరస్యం, దేశ సమైక్యత, రాజ్యాంగ రక్షణ కోసం ప్రజలందరూ ముందుకు రావాలని సిపిఎం పార్టీగా విజ్ఞప్తి చేశారు .ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అన్ని తరగతుల, మతాల, కులాల, వర్గాల ప్రజల మద్దతు తీసుకోవాలని మతపరమైన విభజనలకు తావు లేకుండా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి దుష్ట యత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని మన దేశ సమైక్యత నాదాన్ని రాష్ట్రంలో సమున్నతంగా నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రవిచంద్ర చిన్న గోపయ్య మస్తాన షాహినా ఉషెన్ బి తదితరులు పాల్గొన్నారు.



## కడప రాయచోటి రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం




**బద్వేలు రూరల్ ఆకాంక్ష మే - 24 :** గువ్వల చెరువు ఘాట్ లో లారీ కారు ఢీ కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు మృతి కారుపై పడ్డ లారీ కారులో ఇరుక్కు పోయిన ముగ్గురు మహిళలు ఒక పురుషుడు ఒక చిన్నారి మృతి బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్న ప్రయాణికులు రాయచోటి నుండి కడప కు వస్తున్న సమయంలో గువ్వల చెరువు రెండవ ఘాటులో జరిగిన ఘటన మృతులు బద్వేలు మండలం చింతపుత్తయ పల్లె కు చెందిన వారుగా గుర్తింపుఒకే కుటుంబానికి చెందిన వారుగా నిర్ధారణ జాతర నేపద్యంలో బెంగళూరు నుంచి బద్వేలు కు వస్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం

## ప్రగాఢ సంతాపం



**బద్వేలు రూరల్ ఆకాంక్ష మే -24 :** ఈ రోజు కడప జిల్లా రాయచోటి నుండి కడపకు వస్తున్న దారిలో గువ్వలచెరువు రెండవ ఘాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ కారు ఢీకొని ఐదుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం పట్ల బద్వేల్ నియోజకవర్గ %హా=జ్గా% అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో బద్వేలు మండలము చింతపుత్తయపల్లెకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులందరూ మృతి చెందడం హృదయ విదారకమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయటం జరిగినది ఈ కుటుంబములకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందజేయాలని కోరడం జరిగినది :

## అంగరంగ వైభవంగా ముగిసిన వైశాఖ మాసం పూజలు



**బద్వేలు ఆకాంక్ష మే 24 :** నియోజవర్గం గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో వైశాఖ మాసం, చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, వచ్చిన భక్తులకు స్వామివారి తాంబూల అందించడం జరిగినది,తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర నుండి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ( పెంచలకోన క్షేత్రం) ఆలయం వరకు మహాపాద యాత్ర జూన్ 15 నుండి 20 లోపు ఉంటుందని,స్వామివారి 11,9 రోజులు దీక్ష తీసుకోవాలనుకున్న భక్తులు ఆలయం వద్దకు వచ్చి స్వీకరించవలసినదిగా,అలాగే దీక్షలను మహా పాదయాత్రలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయం లో ఆలయ నిర్వహణకు తెలియజేయవలను అని, మహా పాదయాత్ర కు సలహాలను,సూచనలు ఇవ్వదలచిన వారు ఎవరైనా ఉంటే 8897736871, 9177927500, నెంబర్లను సంప్రదించవలసినదిగా ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్సీ గోవిందరెడ్డి దిగ్భ్రాంతి



**పోరుమామిళ్ల, మే 24(ఆకాంక్ష పత్రిక):** రాయచోటి గువ్వలచెరువు ఘాట్ లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ... రాయచోటి నుండి కడపకు వస్తున్న దారిలో గువ్వలచెరువు రెండవ ఘాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ, కారు ఢీకొని ఐదుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో బద్వేలు మండలం చింతపుత్తయపల్లెకు చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురు మహిళలు, ఒక పురుషుడు, ఒక చిన్నారి మృతి చెందడం హృదయ విదారకమని అన్నారు. ఈ విషాద ఘటన కుటుంబసభ్యులకు తీరని లోటని, ఈలోటును భర్తీ చేయలేమని తీవ్ర బాధతో అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. ఇదే మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో నివారణ కోసం గువ్వలచెరువు ఘాటుపై టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీకి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, నరసింహులు, రవి శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, గంగయ్య, సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా.దాసరి సుధ మేడం గారు



**బద్వేలు రూరల్ ఆకాంక్ష మే -24 :** ఈ రోజు కడప జిల్లా గువ్వల చెరువు ఘాట్ దగ్గర లారీ కారు ను డీ కొట్టిన సంఘటనలో బద్వేల్ మున్సిపాలిటీ చింతపూతయ పల్లె కి చెందిన శ్రీకాంత్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి సునీత అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది వారి తో పాటు వారి వదిన పిల్లలు ఇద్దరు కూడా మృతి చెందడం జరిగింది వీరి బంధువులు మరో ఇద్దరు గాయపడటం జరిగింది ఇది తెలిసిన వెంటనే గౌరవ బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా.దాసరి సుధ మేడం గారు హుటా హుటిన కడప రిమ్స్ దగ్గరకు వెళ్ళి మొదటగా గాయమైన వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ కు సూచించారు అనంతరం మార్చురీ కి వెళ్ళి వారి భౌతిక కాయాన్ని సందర్శించి వెంటనే పోస్టు మార్టం చేయాలని డాక్టర్స్ కు సూచించడం జరిగింది.అనంతరం పోలీస్ లతో మాట్లాడి వెంటనే కేసు నమోదు చేయాలని సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమం లో బద్వేల్ జడ్.పి. టి. సి పోలి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోలి రెడ్డి,బి.కోడూరు వైస్.యం.పి. పి శేఖర్ రెడ్డి,నాయకులు లక్ష్మి నరసా రెడ్డి రోసి రెడ్డి జయరామి రెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు



## గ్రామీణ, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాజంపేట ఆకాంక్ష మే 24** రాజంపేట:గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కోరారు. శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ పివి నాగేశ్వర్ రాజు ను కలిసి శాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరిగిన జర్నలిస్టుల వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో సమాజ శ్రేయస్ కోసం కృషి చేస్తున్న పాత్రికేయులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై సూపర్డెంట్ సానుకూలంగా స్పందించి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెంటల్ వైద్యులు మరియు జర్నలిస్టులు త్రివిక్రమ్, సునీల్, కళ్యాణ్, శ్రీహరి, నాగేంద్ర ప్రసాద్, దుర్గయ్య, నరసింహ, వెంకటసుబ్బయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## కంపు బాబోయ్ కంపు రోడ్డుపై మురికి నీరు.. చెత్త ఎత్తేది ఎన్నడు..? మున్సిపాలిటీ నా? మురికిపాటినా?



**బద్వేలు,ఆకాంక్ష , మే 24:** బద్వేలు మున్సిపాలిటీలోని మురికి కాలువలలో మురుగు నీరు నిలువ ఉండి వీధులలో నడిచేందుకు వీలు లేకుండా మురికి నీరు పారుతూ ఉంటే పాలకులు గానీ, మున్సిపాలిటీ అధికారులు గానీ పట్టించుకున్న పాపను పోలేదని అంటున్నారు. బద్వేలు పట్టణంలో చాలా వార్డులలో చాలా వీధులలో మురుగు కాలువలు, మురుగు నీటితో దర్శనమిస్తున్నాయి. నామమాత్రంగా మురుగు కాలువలు శుభ్రం చేసి వారాల తరబడి శుభ్రం చేసిన చెత్తను శుభ్రం చేయకపోవడంతో ఆ చెత్త తిరిగి కాలువలో పడి కాలువలు పూడి పోతున్నాయి. మున్సిపల్ అధికారులు ప్రధాన వీధుల శుభ్రతపై శ్రద్ధ, దృష్టి సారిస్తున్నారా...? పట్టణ లోని ఆయా వార్డులలో కాలువల గురించి ఆలోచన చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. బద్వేలు పట్టణములోని ముఖ్యంగా 16 వార్డులో మరి ఘోరంగా రోడ్డుపై కాలువ నీళ్లు వెళు ్తన్న శానిటేషన్ సెక్రటరీ భాష నిద్రమత్తులో ఉన్నారని చెప్పవచ్చు అదే వార్డుకు సంబంధించి అదే వార్డుకు సంబంధించి ప్రదీప్ పాఠశాల ఎదురు వీధిలో మురుగు కాలువ పొంగి వీధుల వెంట మురుగు ప్రవహిస్తుండడంతో ఆ వీధివాసులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. అలాగే మురుగునీరు నిలువ ఉండడంతో దుర్గంధం ఎద్రజల్లడంతోపాటు దోమల ఉత్పత్తి కర్మాగారంగా మారిందని అంటున్నారు. అదేవిధంగా పోరుమోల రోడ్లో గల రాజు గారి వీధి ప్రధాన రహదారి లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా రోడ్డు మొత్తం డంపింగ్ యార్డ్ ను తలపిస్తుంది మున్సిపల్ అధికారి గురు ప్రసాద్ కి విన్నవించిన ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు ఆడపోదడపో వారానికో రెండు వారాలకు ఓ మున్సిపల్ అధికారి పనిచేస్తే వారిపై వ్యతిరేకపు మాటలు వెలిబెత్తున్నట్లు సమాచారం మరి మున్సిపాలిటీ అభివృద్ధి అయ్యేనా గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ అభివృద్ధికి వచ్చినటువంటి వాహనాలు ఏమాయని పలువురు ప్రజలు మాట్లాడుకుంటున్నారు మరి ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేసి నీటిని తొలగించాలని కోరుతున్నారు.

## మహానాడుకు వెళ్లే టిడిపి నాయకులు, కార్యకర్తలకు గువ్వల చెరువులో భోజనవసతి ఏర్పాట్లు


**లక్షమంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు**



**రామాపురం ఆకాంక్ష మే 24:** ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు సందర్భంగా రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు దాదాపు లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గువ్వలచెరువు ప్రాంతంలో భోజన వసతులకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గారు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు, కుప్పం, పలమనేరు, చిత్తూరు, తదితర నియోజకవర్గాల నుంచి లక్ష మంది పైచిలుకు టిడిపి కుటుంబ సభ్యులు మహానాడుకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. వీరందరికీ భోజన వసతులు పక్కాగా పకడ్బందీగా ఉండాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. వాహన పార్కింగ్ కు సంబంధించి ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. మొదటిసారిగా కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

- బోడపాడు గ్రామంలో 36వ సప్తహ మహోత్సవాలు..
- ఉత్సవాలకు హాజరైన జెడ్ పి చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి:




**బ్రహ్మంగారిమఠం మే 24 (ఆకాంక్ష దినపత్రిక)** బ్రహ్మంగారిమఠం మండలంలోని బోడపాడు గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ సీతారామ అభయ వీరాంజనేయ స్వామి వారి 36వ సప్తహ మహెూత్సవాలు ఈనెల 22న ప్రారంభమయ్యాయి. 1931 లో నిర్మించిన ఆలయం 1960లో తొలిసారిగా స్వామి వారి వార్షికోత్సవాలు నిర్వహించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి, పర్వదినం పురస్కరించుకొని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం మూడవరోజు ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక ఆహ్వానంగా కడప జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి ఆహ్వానించడం జరిగినది. రామ గోవిందరెడ్డి స్వామి వారిని దర్శించుకుని బాలయ్య పర్యవరణాన్ని, ఉత్సవ వేరుపాట్లను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు జెడ్పీ చైర్మన్ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామ గోవిందరెడ్డి ఉత్సవాలకు ఆర్థిక సహాయంగా బండలాగు పోటీలకు, ప్రమేయం లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ కు 70000 వేల నగదును అందజేశారు. రెండవ బహుమతిగా మాజీ సింగల్ ప్రెసిడెంటు సుబ్బారెడ్డి 30000 వేలు, మూడవ బహుమతిగా ఎంపీపీ వీరనారెడ్డి సోదరుడు నాగేశ్వర్ రెడ్డి 20,016 వేల 16 రూపాయలు విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా ఈనెల 29న ఉత్సవాల చివరి రోజు ఎడ్ల పందాలు బండలాగుడు పోటీలు ఉంటాయని భక్తులు, మండల ప్రజలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్య నిర్వాహకులు కోరారు.

# కడపజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి



**కడప జిల్లా/చింతకొమ్మదిన్నె ఆకాంక్ష మే 24 :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు శ్రీకాంత్,శిరీష్, హర్షిణి ,రిషి గా పోలీసులు తెలిపారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు దాదాపు రెండు గంటలకు పైగా శ్రమించారు. . మొత్తం 7 మంది కారులో ఉన్నట్లు తెలుస్తోంది . ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# బదిలీపై వెళ్తున్న యల్ ఐ సి మేనేజర్ తలారి వెంకట సుబ్బయ్యకు ఘన సన్మానం



**కడప జిల్లా/జమ్మలమడుగు ఆకాంక్ష మే 24** కడప జిల్లా జమ్మలమడుగు శాఖ య ఐ సిలో మేనేజర్ గా విధులు నిర్వహించి కడప మెయిన్ బ్రాంచ్ కి బదిలీపై వెళ్తున్న యల్ ఐ సి మేనేజర్ తలారి వెంకట సుబ్బయ్య ను మాజీ బిజెపి యస్సి రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో శాలువా పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జమ్మలమడుగు బ్రాంచ్ లో మేనేజర్ గా విధులు నిర్వహించి ఎంతో మంది నిరుపేద విద్యార్థుల చదువులకు ఆయన చేసిన ఆర్థిక సహాయ సహకారం యువతకి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన కడపకు బదిలీపై వెళ్లడం తమకు బాధ కలిగించే విషయం ఆయన ఎక్కడకు వెళ్లిన ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ శేఖర్, గుళ్లకుంట ఓబయ్య, మేకల ఓబన్న తదితరులు పాల్గొన్నారు

# సంస్థాగత నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం ఆకాంక్ష మే 24** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన సంస్థాగత నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీల మరియు అనుబంధ విభాగాల కమిటీల నియామకాల గురించి అలాగే జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ప్రభుత్వ వైఫల్యాలపై జరిగే కార్యక్రమం గురించి చర్చించుకున్నారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను , ప్రభుత్వ యొక్క వ్యతిరేక విధివిధానాలపైన గట్టిగా పోరాడాలని పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పి. ఎ . సి సభ్యులు పినిపే విశ్వరూప్ ,తోట త్రిమూర్తులు, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ , బొమ్మి ఇజ్రాయిల్ , జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పొన్నాడ సతీష్ కుమార్ , గొల్లపల్లి సూర్యారావు, పినిపే శ్రీకాంత్, పిల్లి సూర్య ప్రకాష్, గన్నవరపు శ్రీనివాసరావు , మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యానందరావు కు కృతజ్ఞతలు తెలిపిన రేషన్ డీలర్లు



**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఆకాంక్ష మే 24** బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలలో భాగంగా రేషన్ వాహనాల రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా పలువురు రేషన్ డీలర్లు వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ పంపిణీ అని చెప్పి రేషన్ వాహనాలు ఏర్పాటు చేసినా అవి ఏదో ఒక ఏరియాలో ఉండి మాత్రమే రేషన్ ఇచ్చేవారని లబ్ధిదారులు వాహనం వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవాల్సి వచ్చేదని వారు చెప్పారు.వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కూలి పనులు చేసుకునే వారు పని మానుకుని వేచి చూస్తూ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. అదీకాక రేషన్ వాహనాల వల్ల ప్రభుత్వానికి అధిక ఖర్చు తప్ప ప్రయోజనం పెద్దగా లేదన్నారు.ఈ వాహనాలు రాక మునుపు రేషన్ డీలర్ల వద్ద ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో తెచ్చుకునే వెసులుబాటు ఉండేదన్నారు.అధిక శాతం ప్రజలు రేషన్ దుకాణాల వద్దే సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.రేషన్ డీలర్లకు పూర్వ వైభవం తెచ్చిన కూటమి ప్రభుత్వానికి పలువురు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే సత్యానందరావు ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి


- జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల జిల్లా/నంద్యాల, ఆకాంక్ష మే 24 :** గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల జిల్లా/నంద్యాల, ఆకాంక్ష మే, 24** జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



**కడప జిల్లా / కడప, మే 24, ఆకాంక్ష** జిల్లాలోని సీకే దిన్నెమండలం గువ్వల చెరువు ఘాట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే, ఎస్పీ అశోక్ కుమార్ తో మంత్రి సవిత ఫోన్ లో మాట్లాడారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సీకే దిన్నెమండలం గువ్వల చెరువు ఘాట్ వద్ద కారును లారీ ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన మరో ముగ్గురికి మెరుగైన చికిత్స అందజేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేగవంతమైన ప్రయాణాలతో ప్రాణాలకు ముప్పు కులుగుతుందని, దీనివల్ల కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదముందని తెలిపారు. మలుపుల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు నియమాలు పాటించాలని తెలిపారు. పోలీసు అధికారులు ప్రమాదాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆ ప్రకనటలో మంత్రి సవిత తెలిపారు.

### చిన్నారి హత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహం

కడప జిల్లా మైలవరం మండలం ఏ.కంబాల దిన్నెలో మూడేళ్ల చిన్నారి హత్యాచార ఘటనపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై నిందితుడు రహమతుల్లా మృగంలా ప్రవర్తించడం దారుణమన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ కు ఫోన్లో మంత్రి సవిత ఆదేశించారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపిన మంత్రి, ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. క్షమించరాని నేరం చేసిన నిందితుడు రహమతుల్లాను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. భవిష్యత్తులో మరెవరైనా మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించకుండా ఉండేలా కఠినకంగా వ్యవహరిస్తామన్నారు.


# మదనపల్లె లో హనుమాన్ శోభాయాత్ర విజయవంతానికి కృషిచేసిన పోలీస్, రాజకీయ పార్టీ నేతల హిందువులు పలు సంఘాలు కు కృతజ్ఞతలు

## తిరుమల గ్రానైట్ అధినేత వరదా రెడ్డి గారి నారధరెడ్డి..



**అన్నమయ్య జిల్లా మదనపల్లి ఆకాంక్ష మే 24** మదనపల్లిలో ఈనెల 22వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర దేశం గర్వించే విధంగా జరిగిందని హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న యువతకు, పెద్దలకు అందరికీ బీజేపి సీనియర్ నాయకుడు వరదారెడ్డి నారద రెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్వీఆర్ లే అవుట్ లోని తన కార్యాలయంలో ఈమేరకు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా నారదరెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని మతసామరస్యాన్ని సాటి చెబుతూ మదనపల్లిలో హనుమాన్ శోభాయాత్ర వేలాది మందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా ప్రశాంత వాతావరణం లో జరిపిన మదనపల్లి వాసులకు, జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు, డిఎస్పి ఇతర పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నాదరరెడ్డి తెలిపారు.

# కామాంధుడి ఇల్లు కూల్చివేత



**పులివెందుల మే 24 (ఆకాంక్ష ):** వైయస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కంబాలదిన్నెలో 3 ఏళ్ల చిన్నారిని లైంగిక దాడి చేసి చంపిన కామాంధుడి ఇంటిని శనివారం గ్రామస్థులు కూల్చివేశారు. మైలవరంలో శుక్రవారం జరిగిన ఓ వివాహానికి తల్లి ఇద్దరి కూతుళ్ళతో వెళ్ళింది. అదే సమయలో ఆమె చిన్న కుమార్తె ఆడుకుంటున్న సమయంలో రహంతుల్లా అనే యువకుడు తాగిన మైకంలో ముళ్ల పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి ఆపై హత్య చేసాడు. ఈ పరిణామక్రమంలో జమ్మలమడుగు మండలం మోరగుడిలో దూదేకుల రహమతుల్లా ఇంటిని పూర్తిగా జేసీబీతో నేలమట్టం చేశారు. ఇటువంటి వ్యక్తి తమ గ్రామంలో ఉండకూడదని, ఊరి నుంచి వారి కుటుంబాన్నీ వెలివేయాలని, అతడికి ఉరిశిక్ష వేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సినీ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**తూర్పు గోదావరి జిల్లా/రాజమహేంద్రవరం, మే 24, ఆకాంక్ష :** చిత్ర పరిశ్రమకు, ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు ప్రొడ్యూసర్లకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకునేందుకే హోం శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో విచారణ చేపడుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాజమహేంద్రవరంలోని హుకుంపేటలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. సినీ పరిశ్రమకు పూర్తి సహకారం అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి సినిమా థియేటర్ల బంద్ చేయబోతున్నారన్న విషయం కొన్ని రోజులుగా ప్రచారంలోకి వచ్చిందని, ఈ క్రమంలో ఎందుకు ఈ వాతావరణం తెరపైకి వచ్చిందని, దీనికి ప్రోద్భలం అందిస్తున్న వ్యక్తులెవరు, జరుగుతున్నదేమిటి తదితర అంశాలన్నింటిపై విచారణ జరిగితే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడే విధానాలను అవలంబించేందుకు వీలుగా ఉంటుందన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ విషయం తెలియగానే హోం శాఖ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తో చర్చించానన్నారు. ఈ అంశంపై లోతుగా విచారణ చేయాలని ఆదేశించానన్నారు. తద్వారా అసలు విషయం వెలుగులోకి వస్తుందని అనంతరం తమ చర్యలుంటాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని అంశాలను పరిశీలించి, లోతుగా అధ్యయనం చేసి సినీ పరిశ్రమకు సహకారం అందించాలని నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను ఆరా తీసి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసానిచ్చిన విషయం గుర్తుచేశారు. గతంలో మాదిరి కాకుండా సినీ పరిశ్రమను తాము గౌరవిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారని మంత్రి అన్నారు.సినీ పరిశ్రమకు చెందిన ఏ సమస్య అయినా సినిమాటోగ్రఫీ మంత్రిగా తనతో మాట్లాడాలని సినీ పెద్దలకు డిప్యూటీ సీఎం నాడు సూచించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.ఇప్పటివరకు సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ ఆకస్మాత్తుగా థియేటర్ల బంద్ అనే అంశం తెరపైకి ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదన్నారు.దీని వెనుక ఉన్న కారణాలను ఆరా తీస్తున్నామన్నారు. జూన్ 12వ తేదీన సినీ నటులు పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు చిత్రం విడుదలవుతున్న సందర్భంలో ఈ రకమైన వాతావరణం ఎందుకు వచ్చిందో తెలియడం లేదన్నారు. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. థియేటర్ల మూసివేత అనే అంశంలో ఎవరితోనైనా చర్చించి నిర్ణయం తీసుకున్నారా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆకస్మాత్తుగా థియేటర్లను మూసివేస్తామని నిర్ణయం తీసుకోవడానికి దోహద పడిన కారణాలేంటని అడిగారు. ఈ అంశాలన్ని తెలుసుకునేందుకే పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని, తద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టతనిచ్చారు.అంతేగాక సినిమాలకు సంబంధించి టికెట్ల రేట్ల పెంపు విషయంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే ఏ నిర్మాత ఇబ్బంది పడకుండా తాము వెంటనే ఆమోదించి ఆయా స్థాయిల్లో టికెట్ల రేట్లు పెంచుతున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా నిర్మాణం సమయంలో అనుమతులు త్వరితగతిన జారీ చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు సినీ నిర్మాతలతో మాట్లాడుతూనే ఉన్నామన్నారు. సినీ పరిశ్రమను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు. కలిసి ముందుకు వెళ్లడం కోసమే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నామన్నారు. ప్రతి సారి దరఖాస్తు చేసుకునే పరిస్థితికి చెక్ పెడుతూ పాలసీ రూపకల్పన జరుగుతుందన్నారు. ప్రతి సినిమాకు విడివిడిగా అనుమతులు అడిగే పరిస్థితి రాకూడదని పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిత్రపరిశ్రమకు దోహదం చేసేందుకు తామున్నామని వివరించారు. ఈ క్రమంలో థియేటర్లు మూసివేసే పరిస్థితి ఎందుకు వస్తుందన్నారు. విచారణ అనంతరం బయటికి వచ్చే అంశాలను ప్రాతిపదికన తీసుకొని నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ



**సత్య సాయి జిల్లా/పుట్టపర్తి, మే 24, ఆకాంక్ష :** టీడీపీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామని, త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పుట్టపర్తిలో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. దేశంలో ఏ పార్టీకీ లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమన్నారు. కన్నబిడ్డల మాదిరిగా కార్యకర్తలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కాపాడుకుంటున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. పేద కార్యకర్తల పిల్లల చదువులకు పార్టీ అధిష్టానం అండగా నిలుస్తోందన్నారు.

**రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం...**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ జోరుగా సాగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్టు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరో కొద్ది నెలల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి కానుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమలో ప్రాజెక్టులన్నీ నీటితో నింపుకోవోచ్చునన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు కూడా పూర్తయితే రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. సీఎం చంద్రబాబు రాకతో, రాయలసీమలో పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేయానికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ**

గడిచిన ఎన్నికల్లో కూటమి విజయంలో కార్యకర్తల కృషి మరువలేనిదని మంత్రి సవిత కొనియాడారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని, ఇప్పటికే ఈ దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు ప్రారంభించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపైనా బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకర్తల పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించి మహానాడు విజయవంతానికి జిల్లా టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రులు ఎన్. కృష్ణప్ప, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, నాయకులు పరిటాల శ్రీరామ్, జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు మినీ మహానాడు ప్రారంభం సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత సహా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. టీడీపీ జెండాను మంత్రి సవిత ఆవిష్కరించారు.

# కడప స్టీల్ ప్లాంట్ పై మహానాడులో ప్రకటన చేయాలి

**పులివెందుల మే 24 ఆకాంక్ష :** ఈ నెల 27,28,29 తేదీలలో జరిగే తెలుగు దేశం పార్టీ మహా నాడులో కడప ఉక్కు కర్మాగారం పై స్పష్టమైన ప్రకటన చేయాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, భారత కమ్యునిస్టు పార్టీ జిల్లా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శనివారం కడప ప్రెస్ క్లబ్ లో కడప ఉక్కు కర్మాగారం పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప,రాయల సీమ జిల్లాలలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా వుందనీ, కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం దీనికి పరిష్కారమని అన్నారు. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కావలసిన అన్ని హంగులూ ఉన్నాయన్నారు. కావలసినంత భూమి, నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఎర్రగుంట్ల, కమలాపురం తదితర మండలాలలో కావలసినంత సున్నపు రాయి ఉందన్నారు. పెండ్లిమర్రి, వేముల మండలాలలో డోలమైట్ ఉందని తెలిపారు. కడప, ప్రకాశం, అనంతపురం, బళ్ళారి జిల్లాలలో మాగ్నటైట్ వుందన్నారు. ఇప్పటికి పలుమార్లు శంఖు స్థాపన లు చేసినప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదని, 2007 లో రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా వున్నప్పుడు జమ్మలమడుగు మండలం అంబవరం వద్ద 10760 ఎకరాలలో బ్రహ్మణి స్టీల్ ప్లాంట్ ఆధ్వర్యం లో శంఖు స్థాపన జరిగిందన్నారు. .కొంతవరకు పనులు జరిగాక యాజమాన్యం అవకతవల వల్ల మధ్యలో ఆగిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలో సెయిల్ ఆధ్వర్యం లో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం జరగాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది.కానీ మోడీ ప్రభుత్వ మోసగారి తనం వల్ల, రాష్ట్రం లోని టిడిపి, వైకాపా ప్రభుత్వాల అసమర్థత వల్ల నిర్మాణం కాలేదన్నారు. .కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి వుంటే ఈపాటికి ఎప్పుడో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం అయి వుండేదన్నారు. 2018 లో మైలవరం మండలం,కంబాల దిన్నె వద్ద నాటి ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు 3892 ఎకరాలలో శంఖు స్థాపన చేశారు.పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. 2029 లో నాటి ముఖ్య మంత్రి జగన్ రెడ్డి జమ్మల మడుగు మండలం, సున్నపు రాళ్ళ పల్లి వద్ద 3200 ఎకరాలలో శంఖు స్థాపన చేశారు. కానీ పనులు మొదలు



కాలేదన్నారు. చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు 2023 లో జగన్ రెడ్డి అదే చోట మళ్ళీ శంఖు స్థాపన చేశారు.కానీ పనులు మొదలు కాలేదని వెల్లడించారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని వుంది అన్నట్లు వుంది కడప జిల్లా నిరుద్యోగ యువత పరిస్థితి. రెడ్డి వచ్చె మళ్ళీ మొదలెట్టు అన్నట్లు తయారయిందన్నారు. ప్రస్తుతం కేంద్రం లో,రాష్ట్రం లో డబులింజన్ కూటమి అధికారం లో వుంది.తెలుగు దేశం పై ఆధారపడి మోడీ ప్రభుత్వం మనుగడ సాగిస్తూ వుంది.కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి ఇది సరైన సమయం. మిట్టల్ నిప్పాన్ స్టీల్స్ లిమిటెడ్ అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి వద్ద 17.80 మిలియన్ టన్నుల సామర్థ్యం తో లక్ష ఉద్యోగాల లక్ష్యం తో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టబోతోంది. ఈ నేపథ్యంలో కడప జిల్లాలో తెలుగు దేశం మహానాడు జరగబోతోందని సెయిల్ ఆధ్వర్యం లో గానీ, లేదా ప్రైవేట్ రంగంలో గానీ, లేదా రెండు రంగాలలో గానీ కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం పై ప్రకటన చేయాలని, తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి. పి. యం. జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్, శాసన మండలి మాజీ సభ్యులు కత్తి నరసింహా రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సి. పి. ఐ. నగర కార్యదర్శి వెంకట శివ , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలసిన యువనేత నలగాంపల్లి ఎన్. పి. విక్రం.



**చిత్తూరు జిల్లా బంగారుపాలెం. ఆకాంక్ష మే 24.** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం నలగాంపల్లి టిడిపి యువ నేత, పారిశ్రామికవేత్త ఎన్ పీ విక్రమ్ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఆదివారం కుప్పంలో ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా, ఆయనను యువనేత బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్ పీ విక్రమ్ ఎంతో ఆదరాభిమానాలతో కలవడం జరిగింది. స్పందించిన నారా లోకేష్ ఎన్ పీ విక్రమ్ పట్ల సోదర భావంతో అభిమానించారు.

# కడపలో మహానాడు వాయిదా వేయాలి



**పులివెందుల మే 24: ఆకాంక్ష :** దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కడపలో జరగనున్న మహానాడు సభను వాయిదా వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా శనివారం కడప కలెక్టరేట్‌కి వెళ్లి జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున జరిగే సభలు, సమావేశాలు ఈ పరిస్థితుల్లో ప్రజలకు ప్రమాదకరమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మహానాడు సందర్భంగా కరోనా వ్యాపించే అవకాశం ఉన్నందున వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కూడా కరోనా మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ,మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోలీసు అనిల్ కుమార్, కార్పొరేటర్లు పాకా సురేష్, మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, నాయకులు వినోద్ కుమార్, నిరంజన్ రెడ్డి, రఘునాథ్రెడ్డి, షఫీ, తదితరులు ఉన్నారు.

# చినుకు రాలింది - వజ్రాల వేట మొదలైంది



**పులివెందుల మే 24 ఆకాంక్ష** అ ప్రాంతంలోవర్షాలు పడితే చాలు చిన్నా, పెద్దా, ఆడ, మగ అనే తారతమ్యం లేకుండా వేట మొదలుపెడతారు. అది మామూలు వేట కాదు వజ్రాల వేట. అవును మీరు విన్నది నిజమే! ప్రస్తుతం అనంతపురం జిల్లా వజ్రకరూరులో ప్రజలందరూ ఈ వేటలోనే నిమగ్నమైపోయారు.

**వజ్రకరూరులో వజ్రాల వేట షురూ:**

అనంతపురం జిల్లా వజ్రకరూరు ప్రాంతంలో వర్షం తమకు అదృష్టం తీసుకొస్తుందా లేదా అని స్థానిక ప్రజలు ఆశగా ఎదురు చూస్తుంటారు. వర్షం పడితే చాలు అక్కడ చిన్నా పెద్దా తేడా లేకుండా వజ్రాల వేటలో నిమగ్నమైపోతారు. వర్షాలు పడి భూమిపై ఉన్న వజ్రాలు బయట పడతాయని ఏటా వర్షాకాలంలో వజ్రకరూరుతో పాటు చుట్టు పక్కల ప్రజలూ పొలాల్లో అన్వేషణ ప్రారంభిస్తారు. ఒక్క వజ్రం దొరికినా జన్మ ధన్యమే అనుకుంటూ పొలాల్లో వెతుకులాట ప్రారంభిస్తారంటే అతిశయోక్తి కాదు. తమ అదృష్టం పరీక్షించుకోవటం కోసం కుటుంబంతో సహా వచ్చి వెతికేవారు కొందరైతే ఏకంగా పొలాలకు భోజనం క్యారేజీలతో వచ్చే వారు మరికొందరు కావడం గమనార్హం. బైక్లు, ఆటోలు, కార్లలో వచ్చి వజ్రాల కోసం అన్వేషిస్తున్నారు. వజ్రాల కోసం తరలివస్తున్న ప్రజలు: గత ఐదు రోజులుగా వర్షం కురుస్తుడడంతో ఉమ్మడి జిల్లాతో పాటు కర్నూలు, బళ్లారి, హైదరాబాద్, గుంతకల్లుతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు చేరుకుని పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. వర్షాలు పడే కొద్దీ వజ్రాలు వెతకడానికి వచ్చే వారి సంఖ్య మరింత పెరగనుంది. సెలవులు కావటంతో వజ్రకరూరు కళకళలాడుతోంది. ఒక్క వజ్రం దొరికినా అన్ని కష్టాలు తీరుతాయనే నమ్మకంతో ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ ప్రాంతాల వారు వజ్రాల కోసం వెతకుతూనే ఉన్నారు. రెండు రోజుల కిందట అక్కడ ఇద్దరికీ వజ్రాలు దొరికినట్లు ప్రచారం సాగుతోంది. "వర్షం తమకు అదృష్టం తీసుకొస్తుందా లేదా అని ఆశగా ఎదురు చూస్తున్నాం. ఎందుకంటే కొన్ని రోజుల క్రితం మా ప్రాంతంలోని ఓ వ్యక్తికి కొన్ని వజ్రాలు దొరికాయి. ఆ వజ్రాలను అతను కొంత మొత్తం నగదుకు విక్రయించారు. అదే విధంగా మాకు సైతం ఏమైనా వజ్రాలు దొరుకుతాయేమోనని వెతుకుతున్నాం. ఇక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండి వెతికేవారు కూడా ఉన్నారు. వారు అన్ని పనులు మానుకుని భోజన క్యారేజీలు కట్టుకుని మరీ వజ్రాల వేటకు పొలాలకు వెళ్తారు. ఈ వజ్రాల కోసం ఇతర ప్రాంతాల నుండి కూడా వస్తారు. మరి ఎవవరికి ఎన్ని వజ్రాలు దొరికాయన్న అంశం తేలాల్సి ఉంది.

# మహానాడు విజయంలో భాగస్వాములవ్వాలి



**పులివెందుల మే 24 ఆకాంక్ష :** ఈ నెల 27.28.29.తేదీలలో కడపలో నిర్వహించే మహానాడు కు బ్రాహ్మణ లు అధిక సంఖ్య లో హాజరై మహానాడు విజయం లో భాగస్వాములవ్వాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు రఘునాథరావు ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. వారు మాట్లాడుతూ 43సంవత్సరాల తరువాత తెలుగుదేశం ప్రస్థానం లో మొదటిసారిగా కడప లో ఈ కార్యక్రమం నిర్వహించడం కడప జిల్లా ప్రజల అదృష్టమన్నార. కడపలో జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బ్రాహ్మణలకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్రాహ్మణ అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేన్నారు. రానున్న కాలంలో బ్రాహ్మణ సంక్షే మం కోసం మన పిల్లల ఉపాధి ఉద్యోగాలు కోసం సమస్యల పరిష్కారం కోసం కలసి కట్టుగా నిలబడ వలసిన బాధ్యత మన అందరి పై ఉందని నేటి మహానాడు విజయంతో అది స్ఫూర్తిగా నిలవాలని కోరారు.